


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పింఛన్ల పంపిణీ బాధ్యతను సీఎం సరిగా నిర్వహించట్లేదు. వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎన్నికలకు ముందు పింఛన్ల పంపిణీపై కుట్రలు చేస్తున్నారు. వాలంటీర్లతో నగదు పంపిణీ బాధ్యతలను ఈసీ తప్పించింది. ప్రభుత్వ ఉద్యోగులతో ఇళ్ల వద్దే పింఛన్లు ఇవ్వాలని ఈసీ చెప్పింది. ముందే బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేసి ఉంటే ఇబ్బంది ఉండేది కాదు. పింఛన్‌దారులకు ఇవ్వాల్సిన సొమ్ము కాంట్రాక్టర్లకు కట్టబెట్టారు.

- నారా చంద్రబాబునాయుడు

పింఛన్లపై
జగన్‌రెడ్డి రాక్షస క్రీడ
- బొండా
8

దళితద్రోహి జగన్‌రెడ్డి
- మాణిక్యరావు
8

జగన్‌రెడ్డికి మే 13న
ఓటమి 'షాక్' ఖాయం
-పట్టాభిరామ్
7



## పింఛన్లు అందరికీ ఇంటివద్దే ఇవ్వాలి

- జగన్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి
- సొంత కాంట్రాక్టర్లకు రూ. 13 వేల కోట్ల చెల్లింపులు
- పింఛన్ల సొమ్ము వారికే ఇచ్చేశారు
- ఖజానాలో నిధులు లేకనే పింఛన్ల పంపిణీలో జాప్యం
- ప్రజలకు చంద్రబాబు లేఖ

2

# జగన్‌కు ఈసీ భారీ షాక్!

**నియమాలను ఉల్లంఘించిన ఉన్నతాధికారులపై వేటు**

**ముగ్గురు ఐఏఎస్, ఆరుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ**

- గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు, ప్రకాశం, పల్నాడు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం ఎస్పీలు బదిలీ
- కృష్ణా, తిరుపతి, అనంతపురం కలెక్టర్లకు స్థానచలనం
- విధుల నుంచి తక్షణం వైదొలగాలని ఆదేశం
- ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని స్పష్టీకరణ

3



కృష్ణా కలెక్టర్ రాజబాబు



అనంత కలెక్టర్ గౌతమి



తిరుపతి కలెక్టర్ లక్ష్మీషా



గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు



పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డి



నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి



అనంత ఎస్పీ అన్బురాజన్



చిత్తూరు ఎస్పీ జాషువా

76

**కౌంట్‌డౌన్ కామెంట్రీ**



జగన్‌కు -కూటమి పొత్తుపై ఇంకా కసితీరినట్టు లేదు. 2014లో కూటమిగట్టిన పార్టీలే -ఈసారీ తనను ఓడించేందుకు మూకగా ఏర్పడ్డారంటూ ఊదరగొడుతున్నారు. ఆనాటి ఫలితాలే ఈసారీ రిపీట్ అవుతాయని జగన్ భయం.

పొత్తులపై పొత్తులంటు
గునుగుతావు ఎందుకు!
కుత్తుకలను తెంచినోడి
గద్దెదించుటందుకు!!

పసుపుజెండ ప్రజాగళం
దునుమాడును దుర్మార్గం
భగవంతుడె దిగివచ్చిన
మారబోదు మహార్ణవం.!!

ఇజ్జత్తును గాలికొదిలి
పింఛనుపై బొంకినావు
అవ్వతాత కడుపాకలి
పెనుశాపం కాకపోవు!!

అలవాటుగ మోసాలు
అబద్ధాల పునాదులు!
ఎన్నికలలో వైసీపీ
కోటగోడ బద్దలు..!!

-మహాదేవ

చేనేతలు నా ఆత్మ బంధువులు...

# మీ బాధ్యత నాదే!

- అన్నివిధాలా అండగా ఉంటా... ఆశీర్వదించండి
- మంగళగిరి ప్రముఖులతో నారా లోకేష్ వరుస భేటీలు

- వివరాలు 4 పేజీలో..



నేటి నుంచి
చంద్రబాబు 'ప్రజాగళం'
- రోజుకు రెండు సభలు
- తొలి సభ కొత్తపేటలో..
2

జగన్‌రెడ్డి హామీలు -
ముఖ్యమంత్రి మోసాలు
- నెల్లూరు జిల్లా నెత్తిన బండ
10

ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు
- సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు
7

నేటి నుంచి పింఛన్ల పంపిణీ
9

# ప్రజాగళంతో సీమలో సీన్ రివర్స్!

- ఉత్తేజంగా, ఉల్లాసంగా పరుగులిడుతున్న చంద్రబాబు ప్రజాగళం
- మొక్కుబడిగా కదులుతున్న జగన్‌రెడ్డి బస్సు యాత్ర
- జగన్ అడుగుతున్న పలు ప్రశ్నలపై స్పష్టతనిచ్చిన చంద్రబాబు
- తెదేపా అధినేత ప్రశ్నలకు మౌనమే శరణ్యమన్న ముఖ్యమంత్రి
- చంద్రబాబు ట్రెండ్‌లో జగన్ కొట్టుకుపోతాడంటున్న పరిశీలకులు

5



# జగన్‌కు ఈసీ భారీ షాక్!

## నియమాలను ఉల్లంఘించిన ఉన్నతాధికారులపై వేటు

## ముగ్గురు ఐఏఎస్, ఆరుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

- గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు, ప్రకాశం, పల్నాడు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం ఎస్పీలు బదిలీ
- కృష్ణా, తిరుపతి, అనంతపురం కలెక్టర్లకు స్థానచలనం
- విధుల నుంచి తక్షణం వైదొలగాలని ఆదేశం
- ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని స్పష్టీకరణ

చట్టాలను ఏ మాత్రం లెక్కచేయకుండా అధికార వైసీపీ సేవలో తరించిపోతున్న జగన్ సర్వీస్ బ్యాచ్ అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం మొదటి షాక్ ఇచ్చింది. ఒక ఐజీ, ఐదుగురు ఎస్పీలు, ముగ్గురు కలెకర్లపై బదిలీ వేటు వేసింది. వీరిని బదిలీ చేస్తూ మంగళవారం ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల ముందు ఏరికోరి బదిలీ చేసిన అనుకూల అధికారులను ఈసీ కదిలించటం జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు మింగుడు పడని విషయమే. ఈ అధికారులందరూ జగన్‌కు జీ హుజూర్ అంటూ..యథేచ్ఛగా అడ్డగోలు పనులకు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నవారే. అంతకు ముందు సరే.. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా వారు మారలేదు. పాలనా పగ్గాలు ఎన్నికల సంఘం చేతుల్లోకి వెళ్లాయనే వాస్తవాన్ని విస్మరించి, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి మరీ ప్రజాస్వామ్యం కన్నా జగన్‌స్వామ్యమే పరమావధిగా తప్పుడు పనులకు పాల్పడటంతో చివరికి ఈసీ వేటుకు గురయ్యారు.

రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్ అధికారులు, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. తమ కింది అధికారులకు బాధ్యతలు అప్పగించి.. వెంటనే విధుల నుంచి తప్పుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. బదిలీ అయిన అధికారులు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. బదిలీ అయిన వారి స్థానంలో కొత్తవారి భర్తీకి తక్షణమే ముగ్గురు అధికారులతో ప్యానల్ పంపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాను ఈసీ ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ ఆదేశాలను.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి సీఈవో మీనా పంపించారు.

ఆయా జిల్లాల ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తున్న కృష్ణా, తిరుపతి, అనంతపురం జిల్లాల కలెక్టర్లు రాజబాబు, లక్ష్మీషా, గౌతమి, గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు, ప్రకాశం ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, చిత్తూరు ఎస్పీ జాషువా, అనంతపురం ఎస్పీ అంబురాజన్, నెల్లూరు ఎస్పీ కె. తిరుమలేశ్వర్ రెడ్డిపై బదిలీ వేటు పడింది.

అధికార వైసీపీ అడుగులకు మడుగులొత్తుతూ చట్టానికి పాతరేసి నిస్సిగ్గుగా అక్రమార్కులకు వంత పాడుతున్న అధికారులపై చర్యలు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలకు ఈసీ తీసుకున్న ఈ చర్యలు సంతోషాన్ని కలిగించాయి.

అదే సమయంలో జగన్‌రెడ్డి, వైసీపీ నేతల సేవలో మునిగితేలుతున్న, చట్టవిరుద్ధంగా నడుచుకుంటున్న అధికారుల్లో కలవరం మొదలయింది. ఈసీ చర్యలు ఇంతటితో ఆగబోవనే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది. కాగా ఇది మొదటి విడతేనని.. తర్వాత అసలైన షాకులుంటాయని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.


గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు


పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి


ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డి

గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు.. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఏది చెబితే అదే వేదం అన్నట్లుగా ఉంటారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత గుంటూరు ఐజీ జోన్ పరిధిలోని చిలకలూరిపేటలో ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్డీఏ కూటమి బహిరంగసభలో భద్రతా వైఫల్యంతో గందరగోళం ఏర్పడింది. ఈ సందర్భంగా విధుల్లో ఉండాల్సిన ఎస్పీలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సభను విఫలం చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి సీఈవో నివేదిక పంపారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత పలు జిల్లాల్లో రాజకీయ హింస చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు, నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు చోటు చేసుకున్నాయి. అలాగే పల్నాడు జిల్లాలోని మాచర్లలో దాడులు చోటు చేసుకున్నాయి. ఈ మూడు ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుంది. సీఈఓ కూడా దీనిపై ఆయా జిల్లాల ఎస్పీలను పిలిపించి మాట్లాడి, వారి వివరణతో ఈసీకి నివేదిక పంపించారు. గతంలో ఈ అధికారుల వైసీపీకి అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులతో పాటు,ప్రధాని నరేంద్రమోదీ హాజరైన ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యాల నేపథ్యంలో గుంటూరు రేంజ్ ఐజీని, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని బదిలీ చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మునియ్య హత్య నేపథ్యంలో ఆ జిల్లా ఎస్పీని ఈసీ బదిలీ చేసింది. ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 12న తిరుపతి నుంచి ప్రకాశం జిల్లాకి బదిలీపై వచ్చారు. పరమేశ్వరరెడ్డిని ప్రకాశం జిల్లాకి బదిలీ చేయటం వెనుక ఒంగోలు ఎంపీ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చక్రం తిప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల్లో అనుకూలంగా పనిచేయించుకునే ఉద్దేశంతోనే పరమేశ్వరరెడ్డిని చెవిరెడ్డి ప్రకాశం జిల్లాకు తీసుకువచ్చారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. 50 రోజుల్లోనే ఆయనపై పరమేశ్వరరెడ్డిపై బదిలీ వేటు పడింది.


నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఏక పక్షంగా వైసీపీకోసం పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన మామ స్థానికంగా వైసీపీ నాయకుడు కావటంతో ఎస్పీ క్యాంపు ఆఫీసును వైసీపీ బ్రాంచ్ కార్యాలయంలా మార్చేశారనే విమర్శలు ఉన్నాయి. ఆయనను ఎన్నికల విధుల నుండి తప్పించాలంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం ఇటీవలే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనాను కలిసి ఫిర్యాదు కూడా చేశారు.


చిత్తూరు ఎస్పీ జాషువా

ప్రస్తుతం చిత్తూరు ఎస్పీగా ఉన్న జాషువా ఇంతకు ముందు కృష్ణాజిల్లా ఎస్పీగా ఉన్నప్పటి నుంచీ అధికార పార్టీ నేతలు చెప్పినట్లుగానే నడుచుకునేవారని విమర్శలు ఉన్నాయి. వైసీపీ నేతలు దాడులు చేస్తే, బాధితులైన టీడీపీ నాయకులపైనే కేసులు పెట్టేవారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు పేకాట క్లబ్‌లు, క్యాసినోలు నడిపినా పట్టించుకోలేదు. ఆయన ఇటీవల చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడ కూడా ఆయన వ్యవహారశైలిలో ఏ మాత్రం మార్పురాలేదు. ఆయనపై వెల్లువెత్తిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈసీ చర్యలు తీసుకుంది.



అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్

వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమి, ఎస్పీ అన్బురాజన్‌పై ఈసీ బదిలీ వేటు వేసింది. జిల్లాలోని ఉరవకొండ ఓటర్ల జాబితాలో అక్రమాలపై పట్టించుకోలేదని గతంలో కూడా ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్ గౌతమిపై గతంలో ఈసీకి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఫిర్యాదు చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కలెక్టర్ గౌతమి బంధువని ఈసీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అందుకే వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. వివేకా హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ జేడీపై అధికార వైసీపీ నేతల ప్రోద్బలంతో ఎస్పీ అన్బురాజన్ అక్రమంగా కేసు పెట్టారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఎస్పీపై ఈసీకి ఫిర్యాదులు వెళ్లాయి. ఈ ఫిర్యాదులను పరిశీలించి కలెక్టర్ గౌతమి, ఎస్పీ అన్బురాజన్‌పై ఈసీ బదిలీ వేటు వేసినట్లు సమాచారం.


కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు


తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీషా

ఓటర్ల జాబితా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని, వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారని ఫిర్యాదులు రావడంతో కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజబాబు, తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీషాపై బదిలీ వేటు పడింది. లక్ష్మీషా ఇటీవలే తిరుపతి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆ సందర్భంగా ఐఏఎస్ అధికారిననే విషయం కూడా మర్చిపోయి తిరుపతిలో అధికార వైసీపీ ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి నివాసాలకు వెళ్లి వారికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి, శాలువాలతో సత్కరించిన వైనంపై పలు విమర్శలు వచ్చాయి. రేణిగుంటలో వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన డంప్‌లో ఓటర్లకు పంచేందుకు వైసీపీ నేతలు భారీగా నిల్వ చేసిన తాయిలాలు బయటపడితే చర్యలు తీసుకోవటానికి మీనమేషాలు లెక్కించారు. చివరికి పోలీసులు కేసు నమోదు చేసినా ఎఫ్ఐఆర్‌లో బాధ్యుల పేర్లు లేకుండా కిందిస్థాయి ఉద్యోగుల పేర్లే ఉన్నాయి. దీనికంతటికీ జిల్లా ఎన్నికల అధికారిగా ఉన్న లక్ష్మీషా నే కారణమని టీడీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ సీఈవో ఇచ్చిన నివేదికతో పాటు ప్రతిపక్షాలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు.. ఈ అధికారులపై సీఈసీ బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది.

చైతన్యరథం

# భవన నిర్మాణ కార్మికుల సొమ్మునూ వదలని జగన్

- సంక్షేమ బోర్డు నిధులు రూ.2500 కోట్లు మింగేశారు
- అధికారంలోకి వచ్చాక చంద్రన్న బీమా పునరుద్ధరిస్తాం
- మంగళగిరి అడ్డాకూలీలతో యువనేత నారా లోకేష్ భేటీ







మంగళగిరి (చైతన్యరథం): జగన్‌రెడ్డి ధనదాహంతో ఇసుక అందుబాటులో లేకుండా చేయడంతో రాష్ట్రంలోని 30లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్డున పడ్డారని టీడీపీ యువనేత నారా లోకేష్ ధ్వజమెత్తారు. మంగళగిరి గ్రేట్ ఇండియా సెంటర్‌లో అడ్డాకూలీలతో మంగళవారం ఉదయం భేటీ అయిన లోకేష్ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు రూ.2,500కోట్లను దారి మళ్లించిన జగన్... కార్మికులకు తీరని ద్రోహం చేశారన్నారు. గత ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని కూడా రద్దుచేసి నిలువునా ముంచేశారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాలతో నిర్మాణరంగం పడకేసింది. మూడుముక్కలాటతో అమరావతి పనులు నిలిపేయడంతో కార్మికులు పొట్ట చేతబట్టుకొని పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అమరావతి నిర్మాణం కొనసాగించి ఉంటే 5లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవి. టీడీపీ పాలనలో ట్రాక్టర్ ఇసుక రూ.1500 ఉంటే.. జగన్‌రెడ్డి పాలనలో రూ.5వేల నుంచి రూ.7వేల వరకు పెరిగింది. దీంతో నిర్మాణరంగం కుదేలై భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. కరోనా సమయంలో వందలాది కార్మికులు ఉపాధి లేక బలవన్మరణాలకు పాల్పడ్డారు. గత ప్రభుత్వంలో చంద్రన్న బీమా పథకం ద్వారా కార్మికులను ఆదుకున్నాం. ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతే రూ.5 లక్షల సాయం అందించాం. మట్టి ఖర్చులకు తక్షణమే రూ.5వేలు అందించాం. నేడు చంద్రన్న బీమా పథకాన్ని రద్దు చేయడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రమాదాలు జరిగినా ఆదుకునేవారు లేరు. గతంలో కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సాయం అందేది. నేడు సంక్షేమ బోర్డు అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వంలో కార్మిక సంక్షేమ బోర్డును పునర్ నిర్మించి ఆ డబ్బులు కార్మికుల సంక్షేమానికే ఖర్చుచేస్తామని లోకేష్ చెప్పారు.

## పనుల్లేక పస్తులుంటున్నాం: కార్మికుల ఆవేదన

ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనులు లేవని, అమరావతి నిర్మాణం నిలిచిపోవడంతో తామంతా రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో అతికష్టం మీద మూడురోజులు మాత్రమే పని దొరుకుతోందని, మిగిలిన రోజుల్లో పస్తులుండాల్సి వస్తోందని చెప్పారు. మీరు అధికారంలోకి వచ్చాక ఇసుక ధరలు తగ్గించాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అనారోగ్యానికి గురైన కార్మికులను ఆదుకునే నాథుడు లేడన్నారు.రోజువారీ ఖర్చులకోసం అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ఒకపక్క పనుల్లేక ఇబ్బంది పడుతుంటే జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు మోయలేని భారంగా మారాయని తెలిపారు. లోకేష్ స్పందిస్తూ భవననిర్మాణ కార్మికులు ధైర్యంగా ఉండాలని, రాబోయే ప్రభుత్వం కార్మికులను అన్నివిధాల అండగా నిలుస్తుందని అన్నారు. జగనోరా వైరస్‌ను ఓటు ద్వారా తరిమికొడితేనే కార్మికులకు మళ్లీ చేతినిండా పని దొరుకుతుందని చెప్పారు. కార్మికులు, పేదలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకే చంద్రబాబునాయుడు సూపర్-6 పథకాలను ప్రకటించారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన ఇసుకపాలసీని అమలు చేస్తామని,అమరావతి పనులు కొనసాగించి నిర్మాణ రంగానికి గత వైభవం చేకూరుస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

# చేనేతలు నా ఆత్మ బంధువులు... మీ బాధ్యత నాదే!

- అన్నివిధాలా అండగా ఉంటా... ఆశీర్వదించండి
- మంగళగిరి ప్రముఖులతో నారా లోకేష్ వరుస భేటీలు





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి చేనేతలు నా ఆత్మబంధువులు... మీ సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది, కుటుంబసభ్యుడిలా అన్నివిధాలా అండగా నిలుస్తా, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని యువనేత నారా లోకేష్ కోరారు. మంగళగిరి పట్టణానికి చెందిన పలువురు చేనేత ప్రముఖులను యువనేత లోకేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు మంగళగిరి అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారితో చర్చించారు. తొలుత మంగళగిరి 18వ వార్డులో నివసిస్తున్న జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు నివాసానికి వెళ్లారు. శ్రీనివాసరావు కుటుంబసభ్యులు యువనేతకు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు చేనేతలకు అందించిన రాయితీలన్నింటినీ జగన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని కోరారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... గత టీడీపీ హయాంలో ఇచ్చిన యార్న్ సబ్సిడీ, కలర్ సబ్సిడీ పథకాలను వైసీపీ ప్రభుత్వం ఎత్తేసిందన్నారు. ఇస్తామన్న నేతన్న నేస్తం కూడా కేవలం సొంత మగ్గాలు ఉన్న వారికే అని నిబంధన పెట్టింది. దీంతో 90 శాతం మందికి సాయం అందడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేత రుణమాఫీ కింద రూ.110 కోట్ల రూపాయలు చెల్లించాం. ఆదరణ పథకం ద్వారా ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి 30 వేల రూపాయల విలువైన చేనేత పనిముట్లు అందించాం. ఇప్పుడు కూడా మంగళగిరిలో చేనేతలను ఆదుకునేందుకు వీవర్స్ శాలను ఏర్పాటుచేసి చేనేతలకు అధునాతన డిజైన్లు, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నాం. రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ భారం లేకుండా చేస్తాం. గత ప్రభుత్వంలో అమలుచేసిన పథకాలు పునరుద్ధరించడంతోపాటు బీమా సౌకర్యం కల్పిస్తాం. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు కృషిచేస్తానని చెప్పారు. అనంతరం 18వవార్డుకే చెందిన చేనేత ప్రముఖులు నీలి నాగమల్లేశ్వరరావు, కుర్నెల్ల శ్రీను, కొల్లి కోటయ్య నివాసాలకు లోకేష్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.











చైతన్యరథం

# 'ప్రజాగళం'తో సీమలో సీన్ రివర్స్!

- ఉత్తేజంగా, ఉల్లాసంగా పరుగులిడుతున్న చంద్రబాబు ప్రజాగళం
- మొక్కుబడిగా కదులుతున్న జగన్‌రెడ్డి బస్సు యాత్ర
- జగన్ అడుగుతున్న పలు ప్రశ్నలపై స్పష్టతనిచ్చిన చంద్రబాబు
- తెదేపా అధినేత ప్రశ్నలకు మౌనమే శరణ్యమన్న ముఖ్యమంత్రి
- చంద్రబాబు ట్రెండ్‌లో జగన్ కొట్టుకుపోతాడంటున్న పరిశీలకులు



రాష్ట్ర శాసనసభలోని 175 స్థానాల్లో 52 రాయలసీమలో ఉన్నాయి. సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సీమకు ఒక ప్రత్యేకత ఉంది. జనాభాలో బీసీలు ఎక్కువగా ఉన్నా అన్ని వ్యవహారాల్లోనూ రెడ్డి కులస్థులదే పైచేయి. అటువంటి సీమలో 2019 ఎన్నికల్లో వైసీపీ 49శాసనసభ స్థానాల్లో విజయం సాధించింది. అంటే.. మొత్తం 52 స్థానాల్లో 94 శాతం వైసీపీకి దక్కాయి. సాధారణంగా ఇంత ఏకపక్ష విజయం చాలా అరుదు. అయితే.. సీమలో ఇప్పుడు సీన్ పూర్తిగా రివర్స్ అయినట్లు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ప్రజాగళం యాత్ర, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్ యాత్ర వెల్లడించాయి.

### రెండు యాత్రల్లో స్పష్టమైన తేడా

మార్చి 27న ప్రజాగళం,మేమంతా సిద్ధం యాత్రలు ప్రారంభమయ్యాయి. చంద్రబాబు వరుసగా ఐదు రోజులు ప్రజలతో మమేకమయ్యారు. జగన్‌రెడ్డి నాలుగు రోజుల తర్వాత ఈస్టర్ సందర్భంగా బస్సు యాత్రకు విరామమిచ్చి తిరిగి కొనసాగిస్తున్నారు. మిట్టమధ్యాహ్నం బహిరంగ సభతో ప్రారంభించి రోజుకి మూడు చొప్పున చంద్రబాబు 15బహిరంగ సభల్లో ప్రసంగించగా.. ఎండ తగ్గినాక సాయంకాలం ఒక సభతో జగన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఐదేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలు గుర్తొచ్చి బస్సెక్కారు. ఇప్పటివరకు రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేసిన అరకొర పర్యటనలు పరదాల మధ్య, భారీ పోలీస్ బందోబస్తు నడుమ జరిగాయి. అదే రీతిలో బస్సు యాత్రలో జగన్‌రెడ్డి మొక్కుబడిగా ప్రజలను పరదాల చాటునే కలుస్తూ నాలుగు మాటలు మాట్లాడుతున్నారు. చేతిలో అధికారం ఉంది కనుక ఆర్టీసీ బస్సులను విచ్చలవిడిగా వాడుకుంటూ వివిధ పథకాల లబ్ధిదారులను బలవంతంగా జగన్ బహిరంగ సభలకు తీసుకొస్తున్నా హాజరు అంతంతమాత్రంగానే ఉంది. వచ్చినవారు కూడా జగన్ ప్రసంగం మొదలైన కొన్ని నిమిషాలకే పారిపోతున్నారు.

పలుచోట్ల జగన్‌రెడ్డికి ప్రజలు నిరసనలు తెలిపారు. నీళ్ల లేక నానా అగచాట్లు పడుతున్నట్లు ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డెక్కారు. అక్కడక్కడ కొంతమంది వలంటీర్లతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి భజన చేయించుకునే పరిస్థితికి దిగజారారు. ఈ దైన్యస్థితి రాయలసీమలో ముఖ్యమంత్రి జగన్ పట్ల ప్రజల్లో నెలకొన్న భారీ వ్యతిరేకతకు అద్దం పడుతోందని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి బస్సు యాత్రకు భిన్నంగా.. చంద్రబాబు ప్రజాగళం యాత్ర భారీ జనసందోహంతో అప్రతిహతంగా కొనసాగింది. ప్రజలు స్వచ్ఛందంగా చంద్రబాబు సభలకు హాజరై ఆయన ప్రతి మాటకు, ప్రతి ప్రశ్నకు అమితమైనఉత్సాహంతో స్పందించటం ప్రత్యక్ష ప్రసారాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వీక్షించారు. గతంలో కంటే ఎక్కువగా చంద్రబాబు పలు విషయాలపై ప్రజల స్పందనను తెలుసుకున్నారు. ఇద్దరు నాయకుల సభలు జరిగిన తీరు, ఆ సభల్లో ప్రజల నుంచి వచ్చిన స్పందన రాయలసీమలో గత ఎన్నికల నాటి సీన్ పూర్తిగా రివర్స్ అయిందనటానికి.. జగన్‌రెడ్డి వ్యతిరేక పవనాలు గట్టిగా వీస్తున్నాయనడానికి నిదర్శనమని పరిశీలకుల అభిప్రాయం.

### ప్రసంగాల్లో తేడా-ఎజెండా సెట్ చేసిన చంద్రబాబు

సభలు జరిగిన తీరులోనే కాక, చంద్రబాబు, జగన్ రెడ్డి ల ప్రసంగాల్లోని వ్యత్యాసం కూడా రాయలసీమలో రివర్స్ అయిన ట్రెండ్ కు అద్దం పట్టింది. ఇప్పటివరకు సాగిన 15 ప్రజాగళం సభల్లో తెదేపా అధినేత చంద్రబాబు పలు విషయాలపై స్పష్టత ఇచ్చారు. దీంతోపాటు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి పలు ప్రశ్నలు సంధించారు. చంద్రబాబు స్పష్టత ఇచ్చిన అంశాలు:

1. 74 ఏళ్ల చంద్రబాబు వయసును తరచుగా గుర్తు చేసే జగన్‌రెడ్డికి తెదేపా అధినేత దీటైన సమాధానమిచ్చారు. మిట్టమధ్యాహ్నంతో మొదలుపెట్టి రోజుకు 3 సభల్లో తాను పాల్గొంటుంటే.. యువకుడిగా చెప్పుకునే జగన్‌రెడ్డి చల్లబడ్డాక తీరిగ్గా రోజుకొక సభలో మాత్రమే పాల్గొంటూ ఎవరి శక్తి ఏమిటో ఆయనే వెల్లడించారని ఎద్దేవా చేస్తూ చంద్రబాబు ఘాటుగా బదులిచ్చారు.
2. సంక్షేమంలో చంద్రన్నే మిన్న: తరచుగా బటన్ నొక్కుడు గురించి మాట్లాడుతూ..సంక్షేమ పథకాల విషయంలో తెదేపాను తక్కువచేసి మాట్లాడే ముఖ్యమంత్రి జగన్ నోటికి చంద్రబాబు తాళం వేశారు. గత తెదేపా ప్రభుత్వం బడ్జెట్ మొత్తంలో 19 శాతానికి పైగా నిధులను సంక్షేమ పథకాలపై ఖర్చు చేస్తే.. నేటి జగన్ ప్రభుత్వం కేవలం 15శాతాన్ని మాత్రమే సంక్షేమంపై వెచ్చించిందని చంద్రబాబు తెలిపారు. అంటే ప్రతి వంద రూపాయల్లో జగన్ రెడ్డి కంటే తానే సంక్షేమం కోసం 4 రూపాయలు ఎక్కువ ఖర్చు చేశానని చెప్పి అకౌంట్ సెటిల్ చేశారు. పైగా..తన సంక్షేమ విధానం పేద, బడుగు, బలహీన వర్గాల స్వావలంబన, ఆత్మగౌరవాలను పెంచేదని..జగన్‌రెడ్డి ఆలోచన పేదలను నిత్యం పేదరికంలో మగ్గేలా చేసేదని చంద్రబాబు వివరించారు. తాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను జగన్‌రద్దు చేసిన వైనాన్ని వివరించి జగన్‌ది రద్దులతో కూడిన సంక్షేమమని ఎత్తిచూపారు.
3. బ్రాండ్ వాల్యూ: ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుల పేర్లు చెబితే ప్రజల మనసుల్లో ఏమి స్ఫురిస్తాయో అన్న విషయంపై చంద్రబాబు చాలా స్పష్టత ఇచ్చారు. చంద్రబాబు పేరు చెబితే..గతంలో హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి,నవ్యాంధ్రలో 2014-19 కాలంలో శీఘ్రగతిన జరిగిన రాజధాని అమరావతి నిర్మాణ పనులు, పోలవరం నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులపై భారీస్థాయిలో జరిగిన వ్యయం, పెట్టుబడుల ప్రవాహంతో పారిశ్రామికాభివృద్ధితో యువతకు ఉద్యోగాలు ఇత్యాదికాలు ప్రజలకు గుర్తొస్తాయని ఆయన చెప్పారు. అదే జగన్ పేరు చెబితే.. ప్రజా వేదిక విధ్వంసం, రాజధానిలేని రాష్ట్రంగా మిగిలిన నవ్యాంధ్ర, పడకేసిన పోలవరం, ఆగిపోయిన పెట్టుబడులు, పారిపోయిన పరిశ్రమలు, సంక్షోభంలో పడిన సంక్షేమం, అప్పుల దిబ్బగా మారిన రాష్ట్రం, నైరాశ్యంలో కూరుకుపోయిన యువత గుర్తుకొస్తాయని చంద్రబాబు వివరించారు.
4. సంపద పెంచి పేదలకు పంచుతా: చంద్రబాబు ప్రకటించిన సూపర్-6 పథకాలకు నిధులు ఎక్కడ నుంచి వస్తాయి అన్న జగన్‌రెడ్డి ప్రశ్నకు చంద్రబాబు సూటిగా సమాధానం చెప్పారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచటం తనకు తెలిసిన విద్య అని.. దీన్ని గతంలో నిరూపించానని, అదే విధంగా సంపద సృష్టి ద్వారా ఆదాయాన్ని పెంచి దాన్ని పేదల కోసం వినియోగిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.
5. డ్రైవర్ చంద్రబాబు: సూపర్-6 కింద మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే బస్సులతో పాటు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ప్రగతి రథ చక్రాలకు తానే డ్రైవర్‌గా ఉంటానని ఒక సందేశాన్ని ఇచ్చి చంద్రబాబు రాయలసీమ ప్రజాగళం యాత్ర సందర్భంగా ప్రజలను ఉర్రూతలూగించారు.
6. జగన్‌రెడ్డికి సంధించిన ప్రశ్నలు :
   జగన్‌రెడ్డి లేవనెత్తిన పలువిషయాలపై స్పష్టత ఇవ్వటంతోపాటు ఆయనకు చంద్రబాబు పలుప్రశ్నలు సంధించి సమాధానాలు అడిగారు. వాటిలో కొన్ని:

### బాబాయిని ఎవరు చంపారు?

వివేకా హత్య కేసు విచారణను నిత్యం అడ్డుకుంటూ సొంత బాబాయి హత్యకు కారకుడైన అవినాష్ రెడ్డిని కాపాడటానికి నానా పాట్లు పడి, ఆయనకు కడప లోక్ సభ సీటు ఇవ్వటం తగునా అని చంద్రబాబు ముఖ్యమంత్రిని సీమ గడ్డపై నిలదీశారు.

### రాయలసీమకు ఏం చేశారు?

గత ఎన్నికల్లో రాయలసీమలోని 52 శాసనసభ స్థానాల్లో 49 చోట్ల వైసీపీని గెలిపించిన సీమ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గత ఐదేళ్లలో ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నిస్తూ.. చెప్పుకోవటానికి ఆయన చేసిందేమీ లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

### పరిశ్రమలు, ఉద్యోగాలలేవి?

అనేక వ్యయ ప్రయాసలకోర్చి అనంతపురం జిల్లాకి తాను కియా ఫ్యాక్టరీ తెస్తే, సీమకు ఒక్క ఫ్యాక్టరీని కూడా జగన్ తేలేదని.. బతుకుదెరువు లేక సీమ నుంచి భారీగా ఇతర ప్రాంతాలకు వలసలు సాగుతున్నాయని దీనికి బాధ్యులు ముఖ్యమంత్రి కాదా అని చంద్రబాబు ప్రశ్నించారు.

### సాగునీటి రంగం నిర్లక్ష్యం

తెలుగుదేశం ప్రభుత్వాలు కరువుకు ఆలవాలమైన సీమకు కృష్ణ, గోదావరి జలాలు ఇవ్వడానికి కృషి చేస్తే సాగునీటి ప్రాజెక్టులను తానెందుకు నిర్లక్ష్యం చేశాడో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని చంద్రబాబు నిలదీశారు.

### కడప స్టీల్ ప్లాంట్ ఎక్కడ?

- కర్నూలు న్యాయ రాజధానిగా మారిందా అని చంద్రబాబు ప్రశ్నించారు.
- గతంలో రాయలసీమకు జగన్ ఇచ్చిన హామీల అమలు సంగతి ఏమిటని కూడా నిలదీశారు.

### జగన్ మౌన ముద్ర

తన అవినీతిమయమైన గతాన్ని చెప్పుకోలేక, విధ్వంసపూరిత వర్తమానాన్ని వివరించలేక, చంద్రబాబు సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బస్సు యాత్రలో మూగనోము పట్టారు. యాత్ర పొడవున బస్సులో నుండే చేతులు ఊపుతూ.. ప్రజలు గుమిగూడిన చోట్ల కూడా బయటకు రాకుండా.. కనీసం తనకు ఓట్లు వేయమని అడిగే ప్రయత్నం కూడా చేయకుండా మొక్కుబడిగా జగన్ ప్రయాణించడంపై వైసీపీ అభిమానులే ఆగ్రహించారు. చేసింది చెప్పుకోలేక.. కొత్తగా ఏం చేయాలనుకుంటున్నాడో చెప్పకుండా జగన్ బస్సు యాత్ర సాగుతుండటం రాయలసీమలో జగన్ సీన్ పూర్తిగా రివర్స్ అయిందనటానికి నిలువెత్తు సాక్ష్యమని పరిశీలకులు ముక్తకంఠంతో అంటున్నారు.

సీమలో 'ప్రజాగళం' యాత్రతో చంద్రబాబు ఎన్నికల సమయంలో ట్రెండ్ సెట్ చేశారని, ఇదే ట్రెండ్ మే 11 దాక కొనసాగుతుందని.. చంద్రబాబు ధాటికి సమాధానం ఇవ్వలేక జగన్‌రెడ్డి పూర్తిగా చేతులెత్తేస్తారని..మే 13న ప్రజలిచ్చే తీర్పులో ముఖ్యమంత్రికి భారీ ఓటమి తథ్యమని రాయలసీమలో ఇద్దరు నాయకుల యాత్రలు స్పష్టం చేశాయన్నది సర్వత్రా వినిపిస్తున్న 'ప్రజాగళం'.

---

## ఇంటివద్దనే పెన్షన్ల పంపిణీకి తక్షణమే చర్యలు తీసుకోండి

### - సీఎస్, సీఈఓలకు చంద్రబాబు ఫోన్



అమరావతి(చైతన్యరథం): ఇంటివద్దనే పెన్షన్లు పంపిణీ చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్ రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కోరారు. ఈ మేరకు జవహర్‌రెడ్డితో చంద్రబాబు నాయుడు మంగళవారం ఫోనులో మాట్లాడారు. పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలూ పెట్టలేదన్న విషయాన్ని సీఎస్‌తో చంద్రబాబు ప్రస్తావించారు.వృద్ధులు,వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పెన్షన్ పంపిణీ చేపట్టాలని కోరారు. ఎండల సమయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని వివరించారు. పెన్షన్ల కోసం రెండుమూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న సచివాలయాలకు వృద్ధులు, వికలాంగులను రావాలని చెప్పడం సరికాదన్నారు. సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేపట్టలాని చంద్రబాబు కోరారు. ఏ ఒక్క లబ్ధిదారుడికీ ఇబ్బంది లేకుండా వెంటనే పంపిణీ ప్రక్రియను చేపట్టాలన్నారు. సీఎస్‌తో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా తోనూ చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. పెన్షన్ ల విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేలా....ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పెన్షన్‌ల విషయంలో వైసీపీ నేతలు, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారం పైనా చర్యలు తీసుకోవాలి ఎన్నికల ప్రధాన అధికారి మీనాను చంద్రబాబు కోరారు.

# ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

యువనేత నారా లోకేష్ మంగళవారంనాటి నియోజకవర్గ పర్యటనలో ఉత్సాహం, ఉల్లాసం ఉరకలేసింది. మండుటెండను లెక్కచేయకుండా.. నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు, ఆశీర్వాదాలు అందుకుంటూ పరుగులు తీశారు. మంగళగిరి అడ్డాకూలీలతో భేటీ అయిన లోకేష్ -జగన్ ఏలుబడిలో జరిగిన అన్యాయంపై నిప్పులు చెరిగారు. భవన నిర్మాణ కార్మికుల సొమ్మునూ వైకాపా నేతలు బొక్కేశారని, సంక్షేమ బోర్డు నిధులు 2.5వేల కోట్లు దిగమింగారని తూర్పారబట్టారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే -భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సత్వర చర్యలు తీసుకుంటానని హామీనిస్తూ.. చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరిస్తానని కార్మికుల హర్షాతిరేకాల మధ్య ప్రకటించారు. అలాగే మంగళగిరిలోని చేనేత ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసిన యువనేత -కూటమి విజయ బావుటా ఎగరేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 'చేనేతలు నా ఆత్మ బంధువులు. మీ బాధ్యత నాదే. సంక్షేమానికి కట్టుబడి ఉంటాను' అని ఈ సందర్భంగా ప్రామిస్ చేశారు. పర్యటనలో ఎదురైన అవ్వలు, తాతలు, నియోజకవర్గ ప్రజలకు వినమ్రంగా నమస్కరిస్తూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. 'మా సంక్షేమానికి హామీలివ్వడం కాదు. అత్యంత భారీ మెజారిటీ మేమే ఇస్తాం' అంటూ లోకేష్‌ను నియోజకవర్గ ప్రజలు తమలో ఒకడిని చేసుకోవడం ఎన్నికల ప్రచారానికి హైలెట్.



**వినమ్రంగా..** నీ ఆశీర్వాదమే నా విజయానికి శ్రీకారం. చల్లని మనసుతో దీవించు తల్లీ..







**వీర తిలకము దిద్దినారము..** మీ ఆదరణ మరువలేను. సేవచేసి రుణం తీర్చుకుంటాను...



**హామీ ఇస్తున్నాం..** ఊహించని మెజారిటీ ఇస్తాం బిడ్డా. హామీ ఇస్తున్నాం.



**నీ చల్లని చేతితో..** చేతిలో చెయ్యేసి చెప్తున్నా.. ఓటు నీకే.. గెలుపు నీదే..



**మీలో ఒకడిగా..** గెలుపు ఏ ఒక్కడివల్లో కాదు. మీరంతా వెంటుంటే అది అసాధ్యం అస్సలు కాదు. గెలుపు మనదే..



**రిలాక్స్..** అలసిన మనసుకు నీతో ఆట.. ఒకింత ఊరట

చైతన్యరథం

# ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

- సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు
- పెగాసెస్‌తో డీజీపీ, ఏడీజీ(ఇంటెలిజెన్స్) ట్యాపింగ్
- పెన్షన్లపై వైసీపీ మూకల తప్పుడు ప్రచారం



అమరావతి (చైతన్యరథం): ప్రతిపక్ష నేతల ఫోన్లను డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఏడీజీ(ఇంటెలిజెన్స్) రామాంజనేయులు ట్యాపింగ్ చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. దీనిని రుజువు చేసే సమాచారం తమ దగ్గర ఉందన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముకేష్ కుమార్ మీనాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ అధికారపార్టీకి అనుకూలంగా పని చేసిన కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు దుకాణం సర్దారని, మిగిలిన అధికారులైనా చట్టబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఏ అధికారికి తాము వ్యతిరేకం కాదని, చట్టబద్ధంగా వ్యవహరించాలని మాత్రమే కోరుతున్నామన్నారు. ఎన్నికల సంఘం వేటు వేయాల్సింది డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఏడిజి (ఇంటెలిజెన్స్) పీఎస్‌ఆర్ ఆంజనేయులు పైన. కానీ వారిద్దరిపై ఇంత వరకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోలేదు. వారిపైనా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదుచేశాం. తెలంగాణలో మాదిరిగానే పెగాసెస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి టీడీపీ ముఖ్యనాయ కులు, మరికొంతమంది ప్రతిపక్ష నేతల ఫోన్లను డీజీపీ, ఇంటెలిజెన్స్ ఏడిజి నేతృత్వంలో ట్యాపింగ్ చేస్తున్నట్లుగా పోలీస్ అధికారులే కొందరు చెబుతున్నారు. పెగా సెస్ సాఫ్ట్ వేర్‌ను ఇజ్రాయెల్‌ను కొన్నారని కూడా అంటున్నారు. ఈ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సీఈఓను కోరాం. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఏం మాట్లాడుకున్నారో, ఎవరితో మాట్లాడుతున్నారో వినే పనిలో డీజీపీ, ఇంటెలిజెన్స్ ఏడీజీ నిమగ్నమై ఉన్నారు. డీజీపీకి ఏ మాత్రం నైతిక విలువలున్నా ధైర్యమున్నా పెగాసెస్ సాఫ్ట్‌వేర్‌ను వాడడం లేదని, ప్రతిపక్ష నేతల ఫోన్ కాల్స్ వినడం లేదని బహిరంగ ప్రకటన చేయాలి. తెలంగాణలో ఇలానే ఫోన్‌లు ట్యాపింగ్ చేసి కొందరు పోలీసు అధికారులు కటకటాల పాలయ్యారు, కొంతమంది విదేశాలకు పారిపోయారు. ఆ పరిస్థితి వీరిద్దరికి రాకూడదంటే వెంటనే పెగాసెస్ సాఫ్ట్ వేర్‌ను ఎన్నికల కమిషన్‌కు అప్పగించాలని వర్ల స్పష్టం చేశారు.

## పెన్షన్లపై వైసీపీ దుష్ప్రచారం

పింఛన్ల పంపిణీ వ్యవహారంపై వైసీపీ మూకలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. పింఛన్ పంపిణీ ఆగడానికి కారణం చంద్రబాబే అని దుష్ప్రచారం చేస్తున్నారు. వాలంటీర్లు వేస్తున్న చిందులను ఎన్నికల కమిషన్ గమనించి వాలంటీర్లను పక్కనపెట్టి పింఛన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సీఎస్‌కు ఆదేశాలిచ్చింది. ఏ ఒక్క అవ్వా తాతకు పింఛను రాకపోయినా తెలుగుదేశం పార్టీ ఉపేక్షించదు. ప్రభుత్వం మెడలు వంచైనా సరే ప్రతీ పింఛనుదారుడికి ఇంటికే వచ్చి పింఛను ఇచ్చే విధంగా మేము పోరాడుతాం. పింఛను పంపిణీ వ్యవహారంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఈసీకి ఫిర్యాదు చేశామని వర్ల తెలిపారు.

## వర్శిటీ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వై.వెంకటప్పరెడ్డి అనే వ్యక్తి పింఛను పంపిణీ వ్యవహారంపై ఇష్టమొచ్చినట్లు తన వ్యక్తిగత పోర్టల్‌లో తప్పుడు పోస్టులు పెడుతున్నాడు. జగన్‌రెడ్డికి అనుకూలంగా, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లుగా పోస్టింగ్‌లు పెట్టాడు. ప్రభుత్వం దగ్గర జీతం తీసుకుంటూ వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నాడు. యూనివర్శిటీలో విద్యార్థులను ప్రభావితం చేస్తున్నాడు. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఈసీని కోరామని వర్ల చెప్పారు.

## అధికారులు జాగ్రత్తగా ఉండాలి

ఒక్కసారి ఎన్నికల కమిషన్ వేటు వేసిందంటే ఇంకెప్పుడు ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి ఉండదు. వారి సర్వీస్ మొత్తం ఈ చెడ్డపేరు ఉంటుంది. అధికార వైసీపీ నేతల అక్రమాలకు సహకరించిన పలువురు అధికారులపై ఇప్పుడు ఈసీ చర్యలు తీసుకుంది. ఇసుక అక్రమ తవ్వకాలను పట్టించుకోని కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబును ఈసీ బదిలీ చేసింది. ఉద్యోగం కన్నా వైసీపీనే ముఖ్యమనుకున్న అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి ఓటర్ జాబితాలో ఇష్టానుసారంగా అవకతవకలు చేశారు. శ్రీ కాళహస్తిలో పెద్ద ఎత్తున చెవిరెడ్డి దాచుకున్న డంప్‌ను పట్టుకున్నా అతనిపై ఏమి చర్యలు తీసుకోవద్దంటూ తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీషా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసిన గుంటూరు ఐజీ పాల్‌రాజు, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, చిత్తూరు ఎస్పీ జాషువా, ప్రకాశం ఎస్పీ పరమేశ్వరరెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌లపై ఈసీ చర్యలు తీసుకుంది. చట్టబద్ధంగా వ్యవహరించాలని మిగిలిన అధికారులను కోరుతున్నాం. చట్టంపరిధిని దాటి వ్యవహరిస్తే వారికీ ఇదే గతి పడుతుందని వర్ల హెచ్చరించారు.

సీఈఓని కలిసినవారిలో టీడీపీ బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీ, తెలుగు యువత నాయకుడు నున్నా ప్రదీప్, తదితరులు ఉన్నారు.

# జగన్‌రెడ్డికి మే 13న ఓటమి 'షాక్' ఖాయం

- పదోసారి ప్రజలకి విద్యుత్ ఛార్జీల షాక్
- ఐదేళ్లలో అక్షరాల 27 వేల కోట్ల భారం
- అమ్మఒడికి పెట్టినదాని కన్నా విద్యుత్ ఛార్జీలతో ప్రజల నుండి కొట్టేసిందే ఎక్కువ
- రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుంచి తీసుకున్న అప్పులు, వడ్డీలు కట్టలేని దుస్థితి
- తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి: విద్యుత్ ఛార్జీల పేరుతో వినియోగదారులకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్న జగన్ రెడ్డికి మే 13న ప్రజలు షాక్ ఇస్తారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి బాదుడు కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోందని..2019 జూన్ నుంచి నేటి వరకు జగన్ రెడ్డి బాదుడు లేని నెల గానీ, వేయని భారం గానీ లేదన్నారు. జగన్ రెడ్డి పదవ దఫా పెంచిన విద్యుత్ ఛార్జీల బాదుడుపై పట్టాభిరామ్ మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాదారు. ' జగన్ రెడ్డి ఐదేళ్లలో పదిసార్లు విద్యుత్ ఛార్జీల పెంచి అక్షరాలా రూ.27,442 కోట్ల భారాలు ప్రజలపై మోపారు. 2014-19 మధ్య రాష్ట్రాన్ని విభజన కష్టాలు ఉన్నా చంద్రబాబు నాయుడు రూపాయి విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. 2019 లోని విద్యుత్ బిల్లు కంటే 2024లోని విద్యుత్ బిల్లులు రెండు, మూడు రెట్లు పెరిగాయి. గతంలో విద్యుత్ బిల్లు వందల్లో వస్తే.. నేడు వేలల్లో వస్తున్నాయి. జగన్ రెడ్డి తన అస్మదీయ కంపెనీలకు దోచిపెట్టినందు వల్లే నేడు రాష్ట్ర ప్రజలు విపరీతమైన విద్యుత్ భారాలు మోయాల్సి వస్తోందన్నారు.

రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్‌ఈసీ) నుంచి తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నారు. ఆర్.ఈ.సీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ వివేక్ కుమార్ దేవంగన్ మార్చి 7, 2024 న రాష్ట్ర సి.ఎస్‌కు లేఖ రాసి తీసుకున్న రూ.38,666 కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లించకపోతే ఆర్.బి.ఐకి పిర్యాదు చేస్తామన్నారు. ఆర్.ఈ.సి నుంచి తీసుకున్న అప్పులకు నెలవారీ వడ్డీలే రూ.1516 కోట్లు బకాయిపడ్డారని లేఖలో ప్రస్తావించారని గతంలో ఎన్నడూ రాష్ట్రానికి ఈ దుస్థితి రాలేదు. ఆర్.ఈ.సీ నుంచి వార్నింగ్ లెటర్లు అందుకోవడానికి సిగ్గు లేదా? అని పట్టాభిరామ్ ఎద్దేవా చేశారు.

సంక్షేమానికి గొప్పగా ఖర్చు చేశామని చెప్పుకునే జగన్ రెడ్డి ఐదేళ్లలో అమ్మఒడికి ఎంత ఖర్చు చేశావ్? ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలతో జనం నుంచి కొట్టేసిన విలువ కూడా జగన్ రెడ్డి అమ్మఒడి పథకానికి ఖర్చు చేసింది తక్కువే. ఐదేళ్లలో అమ్మఒడికి జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.26,009 కోట్లు అయితే విద్యుత్ ఛార్జీల బాదుడు ద్వారా జనం నుంచి కొట్టేసింది రూ.27,442 కోట్లు. ఐదేళ్లలో జగన్ రెడ్డి కొత్తగా ప్రవేశపెట్టిన ఒకే ఒక పథకం అమ్మఒడి. ఇందులోను ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశాడు. జగన్ రెడ్డి తాను అమలు చేశానని చెప్పుకుంటున్న మిగిలిన పథకాలన్ని గతంలో ఉన్నవే. వాటికి పేరు మార్చి జగన్ రెడ్డి తాను అమలు చేశానని చెప్పుకుంటున్నారని పట్టాభిరామ్ విమర్శించారు. ప్రజల జేబులు ఖాళీ చేసి పథకాలకు ఖర్చు చేయడమా.. పరిపాలన అంటే అని హేళన చేశారు.



విద్యుత్ ఛార్జీలు పెరుగుదలతో పరిశ్రమలు, వ్యాపారులు దెబ్బతిన్నాయి. గృహ వినియోగదారులు, మధ్యతరగతి ప్రజలు దెబ్బతిన్నారు. చంద్రబాబు నాయుడు పైసా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించారు. 10 వేల మెగావాట్ల అధనపు విద్యుత్ ఉత్పత్తి సాధించారు. కర్నూలులో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసారు. కానీ, జగన్ రెడ్డి వేల కోట్ల రూపాయలు భారాలు ప్రజలపై మోపినా రాష్ట్రంలో అప్రకటిత కరెంటు కోతల ఆగడం లేదు. సోలార్ పవర్ ప్లాంట్ల పేరుతో జగన్ రెడ్డి తన బినామీ కంపెనీలకు వేలాది ఎకరాల భూములు దోచిపెడుతున్నారు. జగన్ రెడ్డి చిత్తశుద్ధితో పునరుత్పాధక విద్యుత్ అభివృద్ధి చేసి ఉంటే..నేడు ప్రజలపై ఇంత భారం మోపే అవసరం ఉండేది కాదు. తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ఏ విధంగా తగ్గించవచ్చోనని ఆలోచిస్తే జగన్ రెడ్డి ప్రజలపై ఏ విధంగా విద్యుత్ భారం మోపవచ్చోనని ఆలోచిస్తున్నారని అన్నారు.

జగన్ రెడ్డి బాదుడు కార్యక్రమంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. 2019లో చంద్రబాబు నాయుడిని గెలిపించుకుని ఉంటే విద్యుత్ ఛార్జీల బాదుడు ఉండేది కాదని వారు అనుకుంటున్నారు. రెండు రెట్లు పెరిగిన విద్యుత్ బిల్లులు చూస్తున్న ప్రజలకు ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. అందుకే జగన్ రెడ్డిపై ప్రజలు చెప్పులు విసురుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీల భారం నుంచి ప్రజలకు ఉపశమనం కల్పిస్తాం. అవసరమైతే ఛార్జీలను తగ్గించేందుకు కృషిచేస్తాం. తక్కువ ధరకే వచ్చే పునరుత్పాధక విద్యుత్ ఉత్పత్తి అభివృద్ధి చేస్తే ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉండదని చంద్రబాబునాయుడు ఎప్పుడూ చెబుతుంటారు. పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్న జగన్ రెడ్డికి మే-13న ప్రజలు జగన్ రెడ్డికి షాక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పట్టాభి తెలిపారు.

చైతన్యరథం

# పింఛన్లపై జగన్‌రెడ్డి రాక్షస క్రీడ

- బలవుతున్న వృద్ధులు, వికలాంగులు
- పింఛనపై సాక్షిలో విష ప్రచారం
- ఇళ్లవద్ద పింఛన్ పంపిణీ వద్దని ఈసీ చెప్పలేదు
- సచివాలయ ఉద్యోగుల చేత ఇంటివద్దనే పింఛన్ల పంపిణీ చేపట్టాలి
- ఇంటి వద్దనే పింఛన్ కోసం ఈసీని, కోర్టులను ఆశ్రయిస్తాం
- ధ్వజమెత్తిన టీడీపీ నేత బొండా



అమరావతి(చైతన్యరథం): పింఛన్ల పంపిణీపై జగన్‌రెడ్డి రాక్షస క్రీడకు వయసు మళ్లిన అవ్వాతాతలు బలవుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొండా మాట్లాడుతూ... ఇంటింటికి పింఛన్ల పంపిణీని ఎన్నికల సంఘం ఆపిందని సాక్షిలో విష ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. వాలంటీర్లను జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం వాడుకుంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. అందుకే ఈసీ కేవలం వాలంటీర్ వ్యవస్థను పక్కన పెట్టాలని ఆదేశించింది. ఇంటింటికి వెళ్లి పింఛన్ ఇవ్వొద్దని ఈసీ ఎక్కడా చెప్పలేదు? సచివాలయ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో ఇంటివద్దకే వెళ్లి పింఛన్ ఇచ్చేందుకు జగన్‌రెడ్డికి వచ్చిన ఇబ్బందేమిటి? మీ రాజకీయ లబ్ధి కోసం సచివాలయాల వద్ద పింఛన్లు ఇస్తుంటే, మండుటెండల్లో వృద్ధులు, వికలాంగులు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లాలా? వడదెబ్బతగిలి వృద్ధులు ప్రాణాలు కోల్పోతే జగన్‌రెడ్డి బాధ్యత వహిస్తారా? మరో 40రోజుల పాటు జగన్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంటారు, లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఎందుకివ్వటం లేదు? ఇంటింటికి పింఛన్లుపంచటం కుదరదని సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి చెబుతున్నారు. అసలు ఆయనకేం సంబంధం? లేపాక్షి కుంభకోణంలో తన సహనిందితుడైన మురళీధర్‌రెడ్డిని తెచ్చి జగన్ సెర్ప్ సీఈవోగా పెట్టారు. అందుకే ఆయన తాడేపల్లి ప్యాలెస్ చెప్పినట్లు ఆడుతున్నారు. సచివాలయ సిబ్బందితో పాటు, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలున్నారు. వారితో పింఛన్లు అందించకుండా కేవలం రాజకీయకక్షతో జగన్‌రెడ్డి డ్రామాలాడుతున్నారు. దీనిలో సమిధలు అవుతున్నది మాత్రం వృద్ధులు, వికలాంగులు, వితంతువులని బొండా ఆవేదన వ్యక్తం చేశారు.

### వృద్ధుల ఉసురు తగులుతుంది

వృద్ధులు ఇంటి వద్దనే ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చింది. అదే విధంగా పింఛన్ కూడా ఇంటి వద్దే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్రఎన్నికల సంఘాలకు లేఖలు రాస్తాం. జగన్‌రెడ్డి అధికారులను బెదిరిస్తున్నారు, దీనిపై ఈసీ దృష్టిపెట్టాలి. జగన్ చెప్పినట్లు ఆడుతూ వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్న సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డిని తక్షణమే విధుల నుంచి తప్పించాలి. జగన్‌రెడ్డి కమీషన్ల కోసం కక్కుర్తి పడి రూ.13వేల కోట్లు తనవారికి బిల్లుల రూపంలో చెల్లించి ఖజానా ఖాళీ చేశారు. పింఛన్లు ఇవ్వడానికి నిధులు లేవు. అందుకే జగన్‌రెడ్డి డ్రామా లాడుతున్నారు. మంగళవారం రూ.4వేల కోట్ల అప్పు తెచ్చి,దానితో సచివాలయాల్లో పింఛన్లు ఇస్తారంట. వృద్ధుల ఉసురు జగన్‌రెడ్డికి తగలకపోదు. జగన్‌రెడ్డి తల్లిని తరిమేశాడు, సొంత బాబాయిని చంపిని వాళ్లకు కొమ్ము కాస్తున్నాడు. సొంత చెల్లిని దుర్భాషలాడుతున్నాడు. చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించొద్దు. జగన్ ఉండేది మరోనెలబై రోజులే, ఆయనకు కొమ్ముకాసిన అధికారులు ఆ తర్వాత ఇబ్బందులు పడతారని బొండా స్పష్టం అన్నారు. పింఛన్లు ఇళ్ల వద్దనే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. గతంలో మాదిరి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ ఇచ్చే వరకు ఎన్డీఏ కూటమి జగన్‌రెడ్డిని వదలి పెట్టబోదని బొండా హెచ్చరించారు.

---

టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా

## టీడీ జనార్ధన్ జన్మదిన వేడుకలు



అమరావతి(చైతన్యరథం): టీడీపీ మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ రావు జన్మదిన వేడుకలు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కన్వీనర్ అట్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్‌చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... టీడీ జనార్ధన్ సామాన్య కుటుంబంలో పుట్టి తన స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగారు. ప్రభుత్వ పదవిలో ఉన్నా, పార్టీ పదవిలో ఉన్నా పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల్ని పరిష్కరించటంలో జగనార్ధన్ ముందుంటారు. ఎమ్మెల్సీగా మండలిలో వైసీపీ అరాచకాలు, అన్యాయాల్ని ఎప్పటికప్పుడు ఎండగట్టారు. రాజకీయ పరిణామాల్ని ముందుగానే అంచనా వేసి అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రచించటంలో జనార్ధన్ దిట్ట. ఆయన సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. తన సొంత నిధులతో సొంత గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలాంటి నాయకుడు తెలుగుదేశం పార్టీకి ఉండటం గర్వకారణమని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్, జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, దారపనేని నరేంద్ర, పిల్లి మాణిక్యరావు, కోడూరు అఖిల్, దామోదర్, సురేష్, వల్లూరి కిరణ్, పాతర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## దళితద్రోహి జగన్‌రెడ్డి

- గుంటూరులో ఎస్సీ యువకుడి కిడ్నాప్, వేధింపుల వెనుక మంత్రి విడదల రజని
- మంత్రి భర్తపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేయాలి
- జగన్‌రెడ్డి పాలనలో దళితులపై నిత్యకృత్యమైన దాడులు, హత్యలు
- టీడీపీ నేత మాణిక్యరావు ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు, హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం మాణిక్యరావు విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులపై 11 వేలకు పైగా దాడులు జరిగాయన్నారు. 188 మంది దళితులను పొట్టన పెట్టుకున్నారు. వందలాదిమందిని దారుణంగా అవమానించి చిత్రహింసలకు గురిచేశారు. దళితులపై జరిగిన ప్రతి దాడి ఘటన వెనుకా వైసీపీ నేతల హస్తం ఉంటోంది. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో నరసింహారావు అనే ఎస్సీ యువకుడు.. ఓ యువతిని ప్రేమించాడనే కక్షతో ఆమె సోదరుడు తరుణ్ ఆ యువకుడిని కిడ్నాప్ చేసి నల్లపాడు సమీపంలో చిత్రహింసలు పెట్టి చితకబాదారు. అగ్రకులానికి చెందిన యువతిని ఎస్సీ యువకుడు ప్రేమించడమే తప్పనట్టుగా.. ఆ యువకుడిని మంత్రి విడదల రజనీ భర్త బెదిరించడం ..బలహీన వర్గాల హక్కులను కాలరాయడం కాదా? కిడ్నాప్ ఉదంతంపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే, వెంటనే విడదల రజనీ భర్త ఫోన్ చేసి ఆ యువకుడిని బెదిరించాడు. కేసు విత్ డ్రా చేసుకోవాలని, యువతి సోదరుడు ఇస్తానన్న రూ. 2 లక్షలు తీసుకుని పక్కకు పోవాలని లేకపోతే మీ కుటుంబసభ్యులకు చావు తప్పదని బెదిరించాడు. దళితులపై ఇంత చిన్నచూపా? ఎస్సీ యువకుణ్ణి వేధించిన ఘటన మంత్రి విడదల రజనీ కనుసన్నల్లోనే జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో తెరవెనుక నుంచి మంత్రే ఆమె భర్తతో ఫోన్ చేయించి బెదిరించారు. యువతి కుటుంబసభ్యులు అగ్రకులం కావడం, రజనీ ఎన్నికల ఖర్చుకు సహకరిస్తారనే కారణంతోనే ఆ యువకుడిని ఎస్సీ బెదిరించారు. ఎస్సీ యువకుడి హత్యకు కుట్ర చేసిన రజనీ భర్తపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ , హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. నరసింహారావును చిత్రహింసలు పెట్టడంతో ఆస్పత్రిలో ప్రాణాపాయ పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నాడు. మరో ఘటనలో పిల్లి కోటి అనే టీడీపీ కార్యకర్త వైసీపీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టాడని పోలీసులు అతడిని స్టేషన్‌కు తీసుకెళ్లి మోకాళ్లపై నిలబెట్టి మంత్రి రజనీకి ఫోన్‌లో చూపించి, విశ్వాసం చాటుకున్నారని మాణిక్యరావు విమర్శించారు.

### అధికార పార్టీ భజనలో పోలీసులు

కోడ్ అమల్లోకి వచ్చాక కూడా కొందరు పోలీసులు అధికార పార్టీ భజన చేయడం ఎంతవరకు సమంజం? బాధితుడు స్వయంగా ఫిర్యాదు చేసినా బెదిరింపులకు గురిచేసిన వారిని పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయలేదు? ఓడిపోతామనే నైరాశ్యంలో వైసీపీ రౌడీలు టీడీపీ క్యార్యకర్తలపై దాడులు చేస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదు. వైసీపీ మూక కళ్ల ముందే చెలరేగిపోతున్నా చోద్యం చూస్తున్నారని మాణిక్యరావు మండిపడ్డారు.

## దళితులపై జగన్‌రెడ్డి కపట ప్రేమ

దళిత దీనజనోద్ధారకుడిలా నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్ రెడ్డి పాలనలో వారానికి 4 గురు దళితులు హత్యలకు, 6 గురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి 3 ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడు. కంచికచర్లలో శ్యాం కుమార్‌పై దాడి చేసి నోట్లో మూత్రం పోశారు. హోం మంత్రి సొంత నియోజకవర్గం కొవ్వూరులో మహేంద్ర అనే యువకుడిని ఆత్మహత్య చేసుకునేలా వేధించారు. నంద్యాలలో దళిత న్యాయవాది మందా విజయ్ కుమార్‌పై దాడి చేశారు. ఇలాంటి ఘటనలో ఎన్నో జరిగినా ఒక్కరిపైనా చర్యల్లేవ్. ఇప్పటికైనా పోలీసులు తమ విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. గుంటూరులో ఎస్సీ యువకుడి కిడ్నాప్, మంత్రి రజనీ భర్త బెదిరింపుల విషయంలో బాధితుడి పక్షాన నిలబడి నిందితులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మాణిక్యరావు డిమాండ్ చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### అటు బాణం! ఇటు బల్లెం!!

[illegible]

## మాటకు మాట



**పెన్షన్లు పంపిణీ చేయకుండా వృద్ధులు, వికలాంగులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టారు: మంత్రి మేరుగ**



[illegible]

## జగన్ కేసుల విచారణకు

# ముగింపు ఎప్పుడు!?

జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యానికి కారణాలేంటో చెప్పాలంటూ సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. కారణాలను పేర్కొంటూ అఫిడవిట్ అడిగినా ఎందుకు స్పందించడం లేదని సీబీఐని నిలదీసింది. నాలుగు వారాల్లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. సామాన్యులకూ అర్థమైపోయిన రొటీన్ వ్యవహారంలా మారింది జగన్ కేసుల విచారణ. చట్టం ముందు అందరూ సమానులేనా? జగన్‌రెడ్డికి ఏమైనా మినహాయింపు ఉందా? జగన్ అక్రమాస్తుల కేసు పుష్కరకాలంగా న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉంది. 2012నుంచి ఇప్పటివరకు న్యాయస్థానాల్లో ఒక్క అడుగూ కదలడం లేదు. జాప్యానికి కారణాలేంటని సుప్రీంకోర్టు సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. ఇలా అర్థమైతే, ఆశ్చర్యపోవాల్సి వస్తే.. కేసులు ఎప్పుడు నిగ్గుతేలుతాయన్నది కోట్ల రూపాయల ప్రశ్నే

[illegible]

-మన్నవ సుబ్బారావు

[illegible]

# నెల్లూరు గడ్డ.. వేమిరెడ్డి అడ్డా

**- 10 కిలోమీటర్ల మేర అద్భుత స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు - జిల్లాలో ఎగిరేది తెలుగుదేశం జెండానే - నేను లోకల్.. ఇక్కడే పుట్టా.. ఇక్కడే ప్రజా సేవ చేస్తున్నా: వేమిరెడ్డి**



[illegible]



[illegible]

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగిన సమర్థుడు చంద్రబాబు

**- విధ్వంసానికి కేరాఫ్ జగన్.. అభివృద్ధికి చిరునామా చంద్రబాబు**
**- విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**



[illegible]

## బీసీలంటే ప్రాణం పెట్టే చంద్రబాబును సీఎంని చేయాలి

**- ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు**



[illegible]



[illegible]

## వైసీపీ నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు

**- ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయం**
**- పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూరారెడ్డి ఎన్నికల ప్రచారం**



[illegible]

## జగన్ పాలనలో కుంటుపడిన గ్రామీణాభివృద్ధి

**వెంకటగిరిలో కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ ఎన్నికల ప్రచారం**



[illegible]

# చేనేతల్ని ఆదుకున్నది.. ఆదుకునేది టీడీపీ మాత్రమే

- ఉచిత విద్యుత్, ముడిసరుకుపై సబ్సిడీ ఇస్తాం
- ఎన్నో ఏళ్ళుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్నవారు టీడీపీలోకి వస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): చేనేత కార్మికులను గతంలో ఆదుకున్నది.. రేపు ఆదుకోబోయేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండల పరిధిలో రెండవ రోజు పర్యటించారు. [illegible]



[illegible]

టీడీపీలో చేరిన వైసీపీ సీనియర్ నాయకులు

[illegible]

## సంక్షేమాభివృద్ధే మా లక్ష్యం

- ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పుట్టా, భూపేష్



మైదుకూరు (చైతన్యరథం): సంక్షేమాభివృద్ధే ఎన్డీయే కూటమి ముఖ్య లక్ష్యమని, వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని [illegible]

### జగన్ పాలనలో అగమ్యగోచరంగా యువత భవిష్యత్తు



[illegible]

## జగన్ పాలనలో 20ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రం

- పెనుకొండలో బి.కె పార్థసారథి, సవితమ్మ ఎన్నికల పర్యటన

పెనుకొండ (చైతన్యరథం): [illegible]



ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్ల పంపిణీ చేపట్టాలి

- డిమాండ్ చేసిన ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బివి జయనాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ప్రభుత్వం వెంటనే పింఛన్ల పంపిణీ చేపట్టాలని [illegible]

## ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయాలి

- డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం అందజేసిన బీవీ వెంకట్రాముడు

పుట్టపర్తి (చైతన్యరథం): [illegible]



[illegible]

# పింఛన్ల విషయంలో వైసీపీ సర్కార్ విష ప్రచారం

- సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టిన జగన్ రెడ్డి
- ఖజానా ఖాళీ కావడంతోనే పింఛన్లు నిలిపివేసిన ప్రభుత్వం
- సచివాలయ ఉద్యోగులతో ఇంటింటా పింఛన్లు పంపిణీ చేపట్టాలి
- డిమాండ్ చేసిన టీడీపీ నేతలు జీవీ, కన్నా, చిరంజీవిరావు



పల్నాడు (చైతన్యరథం): [illegible]

# నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్

- ఎన్నికల వేళ పింఛన్ల పంపిణీపై దుష్ప్రచారం
- విపక్షాలపై విషం చిమ్మి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నం
- ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే రూ.4,000 పెంచన్ పెంపు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడి



మైలవరం (చైతన్యరథం): [illegible]

# పెన్షన్లపై జగన్‌రెడ్డి కొత్తనాటకం

**కోడ్‌కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టిన వైనం**
**ఆ నెపాన్ని టీడీపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని బేగల ప్రభాకర్ మండిపాటు**



గుంటూరు (చైతన్యరథం): [illegible]

# ప్రజా సంక్షేమ పాలనే మా కూటమి లక్ష్యం

- 22వ డివిజన్ ఇంటింటి ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్




రాజమహేంద్రవరం (చైతన్యరథం): [illegible]

# జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

- చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఎన్నికల ప్రచారం



చీరాల (చైతన్యరథం): [illegible]


అధికారంలోకి రాగానే
ఇంటి వద్దకే
రూ. 4000
పెన్షన్ అందిస్తాము !!